ప్రజాశక్తి

సోమవారం 2 జనవరి 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న కలెక్టర్ విజయ కృష్ణన్

పింఛన్లు అందజేసిన కలెక్టర్

ప్రజాశక్తి-చీరాల

ప్రభుత్వం పెంచిన పింఛనును బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ వృద్ధులకు ఆదివారం అందజేశారు. నిరుపేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఆదివారం జిల్లా కలెక్టర్ స్వయంగా పలు గృహాలను సందర్శించి పింఛనుదారులకు నేరుగా నగదు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పెంచిన పింఛనును లబ్ధిదారులకు స్వయంగా అందించాలనే ఉద్దేశంతో ఈరోజు స్వయంగా ప్రతి గృహానికి వెళ్లి వారి అనుభవాన్ని వారి ఆనందాన్ని అడిగి తెలుసుకున్నానని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకం వారికి అందుతుందా లేదా అని స్వయంగా తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడైనా ఇబ్బంది ఉంటే సత్వరమే పరిష్కరిస్తానని తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు సకాలంలో ప్రజలకు చేరవేయాలని ఆమె అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యేసయ్య, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నోటీసులు జారీచేసిన ...

పింఛనుదారులకు నగదు చెల్లింపు నిలిపివేత

- నగదు కేటాయించినా అప్పుడే ఇవ్వద్దని ఆదేశాలు
- షరతులపై తర్జనభర్జన పడుతోన్న పాలకపక్ష నేతలు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

750 చదరపు అడుగుల్లో ఇల్లు..300 యూనిట్లు కరెంటు బిల్లు ఉన్న పింఛను దారులకు ఇటీవల నోటీసులు ఇచ్చారు. పింఛనుకు అనర్హులంటూ వారికి సమాచారం ఇచ్చారు. దీంతో వాళ్లలో కలవరం మొదలైంది. పింఛను పోతుందనే సంకేతాలు సచివాలయ సిబ్బంది ఈపాటికే వారికి ఇచ్చారు. దీంతో పింఛను తీసుకుంటోన్న సుమారు 8వేల మందికిపైగా వృద్ధుల్లో అలజడి నెలకొంది. ఇప్పటికే ఇచ్చిన నోటీసులపై కదిలారు. కాగితాలు తెచ్చుకుని వాటిని సరిదిద్దుకునేయత్నం చేస్తున్నారు.ఎన్ని చేసినా రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన షరతుల వల్ల ఈపాటికే చాలా కాలం నుంచి పింఛను పొందుతోన్న వారికి ఇక నుంచీ రానట్లే. ఒకటో తేదీరాగానే వృద్ధుల ఇంటివద్దకే వాలంటీర్లు వచ్చి పింఛను సొమ్ము ఇస్తున్నారు. కార్యాలయాల వద్దకు పోకుండానే వెసులుబాటు వచ్చింది. అందరూ హాయిగా పింఛను ఇళ్ల వద్దనే తీసుకుంటున్నారు. అయితే ప్రభుత్వం కోతపెట్టేందుకు ఎంచుకున్న మార్గాలు ఇపుడు కొందరికి శాపాలుగా మారాయి. అర్హత ఉన్నా కొందరికి పోతుంటే.. కొందరు అనర్హత జాబితాలోకి తప్పని సరిగా చేరాల్సి వస్తోంది. ఒకటో తేదీన పింఛను సొమ్ము అందరికీ ఇచ్చారు. అయితే నోటీసులు జారీ చేసిన వారికి మాత్రం నిలిపేశారు. ఇవ్వాలా? లేదా?అనేది తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకూ నిలిపేయాలని వాలంటీర్లకు సమాచారం ఇచ్చారు. అయితే పింఛను రానందున వృద్ధుల్లో ఆందోళన నెలకొంది. నెలనెలా వచ్చే పించను ఆగిపోవడంతో తీవ్ర మనోవేధనకు గురవుతున్నారు. ఒంగోలు పట్టణంలో ప్రతివార్డుకూ 50 మందికిపైగా నిలిపేశారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ భారీగానే పోయాయి. ఊరికి 25 నుంచి 50 మందికి నోటీసులు ఇచ్చారు.వీరిలో ఒంటరి మహిళలు కూడా ఉన్నారు. వీరిలో ఎక్కువ ఆందోళన కలుగుతుంది. కేవలం 2 సెంట్లలో ఇల్లు ఉందనే కారణంతో చాలా మంది ఒంటరి మహిళలకు పింఛన్లు నిలిపేశారు. ఇదే పెద్ద చర్చకు దారితీస్తోంది. కార్లు, ▶ 2లో

పింఛన్లలో దొంగనోట్లు

- వాలంటీరు చేతివాటం
- లబోదిబో మన్న లబ్ధిదారులు
- వాలంటీరును నిలదీసిన అధికారులు
- తప్పును ఒప్పుకున్న వైనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బాధ్యత కలిగిన వాలంటీరు పింఛను డబ్బుల్లో దొంగనోట్లు కలిపి పంపిణీ చేశాడు. లబ్ధిదారులు ఆ డబ్బులను ఇతర అవసరాలకు తీసుకెళ్లారు. అక్కడ దొంగ నోట్లని తేలింది. దీంతో బాధితులు బోరున విలపించారు. విషయం అధికారుల వరకూ వెళ్లింది. అధికారులు, పోలీసులు రంగ ప్రవేశం చేసి వాలంటీరును నిలదీశారు. గత్యంతరం లేక పింఛను డబ్బుల్లో దొంగనోట్లు తానే కలిపానని ఒప్పుకున్నాడు. మోసం చేయబోయి జైలు పాలయ్యాడు. ఈ ఘటన యర్రగొండ పాలెం మండలం నరసాయిపాలెం గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది.

నరసాయిపాలెం ఎస్సికాలనీ వాలంటీరుగా ముటుకూరి ఆమోష్ పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే ఆదివారం పింఛన్లు పంపిణీ చేసేందుకు అధికారుల నుంచి డబ్బులు తీసుకున్నాడు. అధికారులు ఇచ్చిన డబ్బులలో రూ. 19,500 పక్కకు తీసి తన దగ్గర ఉన్న రూ. 19.500 దొంగనోట్లను అందులో కలిపాడు. 24 మంది లబ్ధిదారులకు కొంత,

లబ్ధిదారులకు పింఛను నగదు అందజేస్తున్న వాలంటీరు

మరికొంత మందికి రూ. 1,000 చొప్పున పింఛను డబ్బుల్లో కలిపి పంపిణీ చేశాడు. పింఛను తీసుకున్న బంగారమ్మ అనే మహిళ నగదును తన బంధువులకు ఫేన్ పే చేయించేందుకు తీసుకెళ్లింది. ఆ దుకాణం దారుడు వాటిలో దొంగనోట్లు ఉన్నట్లు గుర్తించాడు. విషయం తెలుసుకున్న మిగతా లబ్ధిదారులు కూడా తాము తీసుకున్న పింఛను డబ్బులను దుకాణం దగ్గరకు తీసుకెళ్లి చూపించగా అందులో కూడా దొంగనోట్లు ఉన్నట్లు తేలింది. ఈ విషయాన్ని నరసాయిపాలెం సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పేరయ్య, ఎంపిడిఒ ఎం. రంగసుబ్బరాయుడు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు పోలీస్ సిబ్బందితో నరసాయిపాలెం వెళ్లి వాలంటీరు ముటుకూరి ఆమోష్‌ను గట్టిగా ప్రశ్నించారు. వాలంటీరు గత్యంతరం లేక తానే రూ.19,500 సరిపడా రూ. 500 దొంగనోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు ఒప్పుకున్నాడు. ఎంపిడిఒ రంగసుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు వాలంటీరును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దొంగనోట్లను స్వాధీనం చేసుకున్నారు. లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా 24 మందికి రూ. 19,500 అసలు నోట్లను ఎంపిడిఒ పంపిణీ చేశారు. మిగతా పంపిణీ జరగని 10 మంది లబ్ధిదారులకు కూడా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎం రంగసుబ్బ రాయుడు మాట్లాడుతూ వాలంటీరు ఆమోష్‌ను విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. పోలీసుల విచారణలో దొంగనోట్ల వ్యవహారం తేలనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

- ఘన స్వాగతం పలికిన జిల్లా ప్రజలు
- కలెక్టర్, ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నూతన సంవత్సరం 2023కి జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికారు. అర్ధరాత్రి 12 గంటలకు ప్రజలు బాణాసంచా కాల్చి మిఠాయి పంచుకున్నారు. కేకును కోసుకొని నూతన సంవత్సర వేడుకలలో మునిగి పోయారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్, పలువురు ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు చెప్పేందుకు ప్రజలు తరలివచ్చారు.

కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద...

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద సందడి నెలకొంది. కలెక్టర్ దినేష్ కుమార్‌కు జిల్లా స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు, పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, వైసిపి యువ నాయకులు, పారిశ్రామిక వేత్త శిద్దా సుధీర్ కుమార్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్

తన సతీమణి, బాపట్ల జిల్లా కలెక్టర్‌కు కేక్ తినిపిస్తున్న ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

కిషోర్, డిఆర్ఒ బిసిహెచ్ ఓబులేసు, స్పెషల్ కలెక్టర్ పి.గ్లోరియా, డిఆర్‌డిఎ పీడీ బాబూరావు, డ్వామా పీడీ శీనారెడ్డి, డిపిఒ జివి నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఎపిఎంఐపి పీడీ బి.రవీంద్ర బాబు, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, సిఇఒ సత్యవతి ఉన్నారు.

ఎంపి మాగుంట కార్యాలయంలో..

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. మాగుంటలకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకట రెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పేస్ ▶ 2లో

నింగిలో ధరలు.. అయోమయంలో ప్రజలు

నోటీసులు జారీచేసిన.. పింఛనుదారులకు చెల్లింపులు నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

పొలాలు, ప్లాట్లు ఉన్నవారికి నిలిపేసినా పెద్దగా చర్చ రాదు. నిరుపేదలకు కూడా చాలా మందికి నోటీసులు ఇచ్చారు. గడపగడపకూ వెళ్లిన ఎమ్మెల్యేల వద్ద వారు పింఛను పోతుందని బాధితులు మొరపెట్టుకుంటున్నారు. ఒంగోలు పట్టణంలో బాలినేని వద్దకు ఇలాంటి బాధితులు అన్ని వార్డుల నుంచి వస్తున్నారు. ఆయన కొందరికి సొంత నిధులతో పింఛను ఏర్పాటు చేస్తున్నారు. మిగతా చోట్ల పట్టించుకునే పరిస్థితి లేదు. ఏంచేయాలో తెలియక కన్నీరు మున్నీరవుతున్నారు. తామెట్టా బతకాలంటూ వాపోతున్నారు. ప్రజాప్రతినిధులపైనా వత్తిళ్లు పెరుగుతున్నాయి. షరతులే కొందరు నిరుపేదలకు వచ్చే లబ్దిని పోయేలా చేశాయి. ఇక ఈ నిర్ణయాలపై పాలకపక్ష నేతల్లోనూ ఆందోళనగా ఉంది. వీటిని సవరిస్తే తప్ప ఇబ్బందులు తప్పవనే చర్చ మొదలైంది. ప్రతిపక్షాలు కూడా పింఛన్లు కొనసాగించాలని డిమాండు చేస్తున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు కూడా తర్జనభర్జన పడుతున్నారు. ఏంచేయాలనే దానిపైనే ఉన్నారు. సిఎం జగన్ పునరాలోచించి పింఛన్లు యథాతథంగా కొనసాగించాలనే ఆలోచనలో ఉన్నట్లు పాలకపక్ష నేతలు వార్డుల్లో చెబుతున్నారు. సర్దుబాటు అవుతుందనే భావనలోనే ఉన్నారు. కేవలం రెండు సెంట్లలో ఇల్లు ఉండి ఇతర ఏ ఆస్తులు ఏ ఆధారం లేని వాళ్లకు కొనసాగించాల్సిన అవసరముంది. పస్తుతానికి నోటీసులు ఇచ్చిన పింఛనుదారులకు చెల్లింపులు ఆపేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిర్ణయంపైనే చెల్లింపులు ముడిపడి ఉన్నాయి. అర్హులైన పేదల విషయంలో మాత్రం షరతులపై పునరాలోచించాల్సి ఉంది.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ, కరస్పాంట్ మద్దిశెట్టి శ్రీధర్, అయినాబత్తిని ఘనశ్యామ్, తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

శిద్దా రాఘవరావు నివాసంలో...

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పలువురు మాజీమంత్రి శిద్దా రాఘవరావు శిద్దా సుధీర్ కుమార్‌ను కలిసి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రి బాలినేని నివాసంలో...

మాజీ మంత్రి, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస రెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. వైసిపి ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు బాలినేని శ్రీనివాస రెడ్డికి పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

దామచర్లకు పలువురు శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావుకి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు దామచర్ల జనార్ధన్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-చుండూరు

చుండూరు మండలం పెదగాజులవర్రులో ఆదివారం పింఛన్ల పంపిణీ జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌ను రూ.2,500 నుంచి రూ.2,750 పెంచారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ గాజులవర్తి సంజీవ్, ఉప సర్పంచ్ అక్కేశ్వరరావు, రవికుమార్, సుబ్బారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఒకానొక సమయంలో ఠారెత్తించిన టమాట ధర తగ్గి అందుబాటులోకి వచ్చింది. వంకాయలు, బెండ, దొండ ధరలు చుక్కలనంటుతున్నాయి. వర్షాలకు ఈ మూడు రకాల కూరగాయల పంట దెబ్బతింది. పూత, పిందె రాలిపోయాయి. తెగుళ్లు సోకడం వల్ల కొన్ని ప్రాంతాల్లో రైతులు పంటను తొలగించారు. డిమాండ్‌కు సరిపడా సరుకు రాకపోవడంతో వంగ, బెండ, దొండకాయల ధరలు పెరుగుతున్నాయి. ఈ మూడు రకాల కూరగాయల ధరలు రూ.20 పైగానే పెరిగాయి. అయితే టమాట ధర దిగిరావడం వినియోగదారులకు కొంత ఊరటనిస్తోంది. ముఖ్యంగా టమాటా ధర మార్కెట్లో ఒకానొక సమయంలో సెంచరీకి చేరుకుంది. సరకు అందుబాటులో లేక డిమాండ్‌కు సరిపడా దిగుమతి కాక చుక్కలనంటింది. అటువంటిది ప్రస్తుతం స్థానికంగా యర్రగొండపాలెం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి టమాటా పంట చేతికి అంది రావడంతో ధరలు బాగా తగ్గాయి. రైతులు టమాటాలు పండిస్తున్నారు. రైతు బజార్లలో కేజీ టమాటాల ధర రూ.14 మాత్రమే. వంగ, బెండ, దొండకాయల ధరలు బాగా పెరిగాయి. కేజీ వంకాయల ధర గత నెలతో పోలిస్తే రూ.28 పెరగ్గా, దొండకాయల ధర రూ.25, బెండకాయల ధర రూ.23 వరకు పెరిగాయి. దొండ తోటలకు తెగుళ్ల రావడంతో ఎకరాకు 10 టిక్కీలు రావాల్సిన దిగుబడి 2 టిక్కీలు మాత్రమే వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. గతంలో పదేసి క్వింటాళ్ల వంతున వంగ, బెండ, దొండకాయలు వచ్చేవి. ఈ ప్రాంతాల్లో పంట దెబ్బతినడంతో ఆశించిన స్థాయిలో సరకు రావడం లేదు. పచ్చిమిర్చి, క్యారెట్ ధరలు తగ్గి అందుబాటులోకి వచ్చాయి. పచ్చిమిర్చి ధర రూ.6 తగ్గగా, క్యారెట్ ధర రూ.19 వరకు తగ్గింది. ప్రస్తుతం పచ్చిమిర్చి అందుబాటులోకి రావడంతో ధర తగ్గింది. క్యారెట్ డిమాండుకు సరిపడా దిగుమతి కావడంతో ధరలు దిగి వచ్చింది. బీన్స్, క్యాప్సికం ధరలు సెంచరీ దాటాయి. అవసరానికి సరిపడా క్యాప్సికం, బీన్స్ రైతు బజార్‌కు రావడం లేదు.

ధరాఘాతం ఎన్నడూ చూడలేదు

కేసనపల్లి సుబ్బమ్మ, గృహిణి, యర్రగొండపాలెం

సామాన్యులకు అందుబాటులో ఉండే కూరగాయల ధరలు ఒక్కసారిగా ఇలా పెరిగిపోవడం గతంలో ఎన్నడూ చూడలేదు. గతంలో ఏదో ఒక రకం ధరలు పెరగడం చూశాం. ప్రస్తుతం ఏం

ఽ ొ ూ ా ల ూ ా ృ

ఆకాశాన్నంటుతున్నాయి. వారం రోజులుగా ఇదే పరిస్థితి. ధరలు రెట్టింపు కావడంతో ఏం కొనాలో తెలియని పరిస్థితి నెలకొంది. సామాన్యులకు ఇది మరింత భారంగా మారుతోంది.

కూరగాయల షాపు

కూరగాయలు కొలేకపోతున్నాం

భూసారపు లక్ష్మీ, గృహిణి, యర్రగొండపాలెం

నిత్యావసరాలతో పాటు కూరగాయల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో ఇక్కట్లు పడుతున్నాం. 500 తీసుకెళ్లినా సంచి నిండే పరిస్థితి లేదు. నాలుగు రోజులకు సరిపడా సరకులు రావడం లేదు. అసలే కాలం కలిసి రాక, పనులు లేక ఆదాయం తగ్గింది. ఖర్చులు పెరిగిపోయాయి. ఏం చేయాలో అర్థం కావడం లేదు. సామాన్యులు బతకలేని పరిస్థితులు వస్తున్నాయి.

రోజురోజుకు ధరలు పెరుగుతున్నాయి

గురవమ్మ, గృహిణి, వేగినాటి కోటయ్య నగర్

మూడు రకాల కాయగూరలు కొందామని మార్కెట్‌కు వెళ్తే ధరలు ఎక్కువగా ఉండ టంతో కేవలం దోసకాయలు మాత్రమే కొన్నాను. సామాన్యులు అధిక ధరలతో కూరగాయలు కొనాలంటే వెనకా ముందు ఆలోచించాల్సిన పరిస్థితి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇబ్బందిగా ఉంటే, మధ్య తరగతి ప్రజలు ఎలా కొంటారు. రోజురోజుకు ధరలు పెరుగుతుండడంతో కూర గాయల మార్కెట్‌కు వెళ్లాలంటేనే భయమేస్తోంది.

కిందకు దిగిరానంటున్న కూరగాయలు

సరుకు దొరకకనే ధరలు పెరుగుతున్నాయి

కొమర రవిగౌడ్, కూరగాయల షాపు యజమాని, యర్రగొండపాలెం

ఈ ఏడాది కూరగాయలు సరిగా పండకపోవడంతో పాటు భారీగా కురిసిన వర్షాలతో కూరగాయల పంటలన్నీ దెబ్బతిన్నాయి. సరుకు దొరకడం కష్టంగా మారింది. ఇతర జిల్లాల నుంచి సరుకు తెప్పించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ట్రాన్స్‌పోర్టు చార్జీలు పెరిగాయి. అందుకే ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఏ రోజుకు ఆ రోజే దిగుబడిని బట్టి నిర్ణయించాల్సి వస్తోంది. దీంతో వ్యాపారస్థులకు కష్టంగానే ఉంది.

మార్కెట్‌లో ధరలు ఇలా..(కిలో రూ..లలో)

కూరగాయలు	ధరలు
టమోట	10
వంకాయలు	40
బెండ	80
బీర	80
దొండ	80
క్యాప్సికం	80
బీట్‌రూట్	80
ముల్లంగి	50
బీన్స్	60
పచ్చిమిర్చి	50

మహారాజశ్రీ దరిశి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No.64/2020, I.A. No.65/2020, I.A. No.66/2020 / O.S. No.146/2011

Between :

కృష్ణవర్జల సుమిత్రాదేవి ..... పిటీషనర్/వాది

Vs.

కందుల రామిరెడ్డి మరియు ఇతరులు ..... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

ప్రపోజ్డ్ పార్టీ :

R8 : కందుల గాలిరెడ్డి, తండ్రి : బాలకోటిరెడ్డి (లేటు), నివాసం : చందవరం గ్రామం, దొనకొండ మండలం, ప్రకాశం జిల్లా.

మీకు పై కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు తేది.19.01.2023న ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టులో స్వయంగా గాని లేక ఏజెంటు ద్వారా హాజరై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలుపు కొనవలసినది. లేని యెడల మీ పరోక్షం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 19.01.2022

స్థలం : దరిశి **తేది : 29-12-2022**

ఇట్లు : జి.టి. శివశర్మ

పిటీషనర్ / వాది తరపు న్యాయవాది

దరిశి, ప్రకాశం జిల్లా. సెల్ : 95054 00327

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఇ.పి.నెం: 39/2019 ఓ.ఎస్.నెం : 59/2018

మీగడ ఓబుల్ రెడ్డి ...డిక్రిహోల్డర్

వర్సెస్

మూరం సుబ్బమ్మ ...జె.డి.ఆర్.

వేలం ప్రకటన

పై నెంబర్ అమలు దరఖాస్తు తనఖా బాకిని రాబట్టు కొనుటకు గాను పై నెంబరు జె.డి.ఆర్ కు హక్కు గల ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్తిరాస్థిని శ్రీ కోర్టు వారి ఎదుట తేది: 18-01-2023 ఉదయం గం॥10-30ని॥ నుండి సాయంత్రం 5-00 గంటల లోగా బహిరంగ వేలం వేయుదురు. పాడదలచిన వారు వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

అయిటం నెం.1:- ప్రకాశం డిస్ట్రిక్టు, మార్కాపురం రిజిస్ట్రేషన్, పొదిలి సబ్ రిజిస్ట్రేషన్, పొదిలి మండలం, మాదాలవారిపాలెం గ్రామ పంచాయితీ, మాదాలవారిపాలెం గ్రామం, సర్వే నెం: 24 విస్తీర్ణం ఎ.0-88 సెంట్ల భూమికి హద్దులు:

తూర్పు :- తరిగొపుల వెంకట రెడ్డి భూమి

దక్షిణం :- తరిగొపుల వెంకట రెడ్డి భూమి

పడమర :- దారి

ఉత్తరం :- నోరం వెంకట రంగయ్య

డి.హెచ్.ఆర్. విలువ రూ.1,75,000/-,

మార్కెట్ విలువ రూ.2,20,000/-

అమీనా విలువ. రూ.2,00,000/-

అయిటం నెం.2 :- ప్రకాశం డిస్ట్రిక్టు, మార్కాపురం రిజిస్ట్రేషన్, పొదిలి సబ్ రిజిస్ట్రేషన్, పొదిలి మండలం, మాదాలవారిపాలెం గ్రామ పంచాయితీ, మాదాలవారిపాలెం గ్రామం, సర్వే నెం:27/5 విస్తీర్ణం ఎ.2-86 సెంట్లు, ఆవుట్ ఆఫ్ ఎ.3-74 సెంట్ల భూమికి హద్దులుః

తూర్పు :- గుంటూరి పెద్ద రామయ్య భూమి

దక్షిణం :- మూరం పెద్ద రంగయ్య భూమి

పడమర :- తరిగొపుల వెంకట రెడ్డి భూమి

ఉత్తరం :- మూరం పెద్ద రంగయ్య భూమి

డి. హెచ్.ఆర్. విలువ రూ.5,67,000/-

మార్కెట్ విలువ రూ.7,15,000/-

అమీనా విలువ రూ.6,00,000/-

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వేలం తేది. 18.01.2023

ఫరధర్ హియరింగ్ తేది. 25.01.2023

తేది: 31-12-2022

ఇట్లు

బొమ్మరాజు సురేష్ కుమార్ అడ్వకేటు,

పొదిలి గ్రామం, మండలం,

ప్రకాశం జిల్లా. ఫోన్ నెం. 98662 80305

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశంజిల్లా, ఒంగోలు మండలం, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సుబ్బయ్య కాలని నివాసి అయిన శ్రీ ఈదా రమణారెడ్డి గారి కుమారుడు ఈదా హరిహర రెడ్డి అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా :-

ఈ దిగువ చూపిన షెడ్యూలు దాఖలా ఆస్థి సర్వ సంపూర్ణ హక్కుదారుడు అయిన పుట్టా సుబ్బారావు గారి కుమారుడు పుట్టా రామారావు గారు ఎనికపాడు నివాసం, ప్రస్తుత నివాసం హైదరాబాదు నివాసం అను వారు తేది.30-04-1981న కొనుగోలు చేసుకొని ఒంగోలు స.రి. వారి కార్యాలయములో దస్తావేజు నెం. 1601/ 1981 రుగా నమోదు కాబడి సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్న ఆస్థి అయినందున సదరు పుట్టా రామారావు గారు తన అవసరముల నిమిత్తం ఈ దిగువ చూపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్మజూపగా నా క్లయింటు అయిన ఈదా హరిహర రెడ్డి గారు కొనుగోలు చేయుటకు అంగీకరించి విక్రయ ధనమును ఖరారు చేసుకొని అందులో బాగంగా బయానాగా రూ.50,000/-లు ఇచ్చి విక్రయ భారారు అగ్రిమెంటు నా క్లయింటు పేరిటకి తేది.31-01-2023 లోపు విక్రయము పొందు విధముగా ఖరారు చేసుకొని వున్నారు. సదరు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని గురించి ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్నయెడల ఈ ప్రకటన వెలువడిన పది (10) రోజుల లోపల వ్రాతపూర్వకమైన పత్రపూర్వక ఆధారములతో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయవలెను. లేనియెడల సదరాస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని తదుపరి ఎటువంటి ఆక్షేపణలు వచ్చిననూ అట్టివి నా క్లయింటు హక్కులను బద్ధపరచజాలవని మరియు నా క్లయింటు దిగువ చూపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై తెలిపిన తేది లోపు విక్రయము పొందగలరని యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్.రి. యిలాకా - ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్లో చేరిన పెళ్ళూరు రెవిన్యూ పరిధి - పెళ్ళూరు గ్రామ సర్వే నెం.62/2ఎ1 - షుమారు 26 గదుల ఖాళీ స్థలమునకు హద్దులు :-

తుర్పు: కూచిబొట్ల విశ్వనాధ శాస్త్రి వగైరాల భూమి కొంత వరకు, నాగార్జున సాగర్‌కాలువ కొంత వరకు

దక్షిణం : స్వాతి పైప్స్ ఇండస్ట్రీ

ఉత్తరం: వాకా వెంకట నరసింహారెడ్డి వగైరాల భూమి

పడమర: టంకు రోడ్డు

ఈ హద్దులలోని షుమారు 26 గదులు విస్తీర్ణం గల ఖాళీ స్థలము పై ప్రకారం అగ్రిమెంటు చేయబడినది.

స్థలం : ఒంగోలు,

తేది : 31-12-2022

కాసు అంజిరెడ్డి,

న్యాయవాది, ఒంగోలు

ఫోన్ నెం. 9440591544

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రకాశంజిల్లా, ఒంగోలు మండలం, ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సుబ్బయ్య కాలని నివాసి అయిన శ్రీ ఈదా శివా రెడ్డి భార్య శ్రీమతి ఈదా వరలక్ష్మి అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మంది ప్రజానకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా :-

ఈ దిగువ చూపిన షెడ్యూలు దాఖలా ఆస్థి సర్వ సంపూర్ణ హక్కుదారురాలైన అయిన పుట్టా రామరావు గారి శ్రీమతి పుట్టా సావిత్రి గారు ఎనికపాడు నివాసం, ప్రస్తుత నివాసం హైదరాబాదు నివాసం అను వారు తేది.22-02-1985న కొనుగోలు చేసుకొని ఒంగోలు స.రి. వారి కార్యాలయములో దస్తావేజు నెం.631/ 1985 రుగా నమోదు కాబడి సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుచున్న ఆస్థి అయినందున సదరు పుట్టా సావిత్రి గారు తన అవసరముల నిమిత్తం ఈ దిగువ చూపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని అమ్మజూపగా నా క్లయింటు అయిన ఈదా వరలక్ష్మి గారు కొనుగోలు చేయుటకు అంగీకరించి విక్రయ ధనమును ఖరారు చేసుకొని అందులోభాగంగా బయానాగా రూ.50,000/-లు ఇచ్చి విక్రయ ఖరారు అగ్రిమెంటు చేసుకొని నా క్లయింటు పేరిటకి తేది.31-01-2023 లోపు విక్రయము పొందు విధముగా ఖరారు చేసుకొని వున్నారు. సదరు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని గురించి ఎవ్వరికైనా ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు, వున్నయెడల ఈ ప్రకటన వెలువడిన పది (10) రోజుల లోపల వ్రాతపూర్వకమైన పత్రపూర్వక ఆధారములతో ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయవలెను. లేనియెడల సదరాస్థిపై ఎలాంటి అభ్యంతరములు లేవని తదుపరి ఎటువంటి ఆక్షేపణలు వచ్చిననూ అట్టివి నా క్లయింటు హక్కులను బద్ధపరచజాలవని మరియు నా క్లయింటు దిగువ చూపిన షెడ్యూలు దాఖలా ఆస్థిని పై తెలిపిన తేది లోపు విక్రయము పొందగలరని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్.రి.యిలాకా - ఒంగోలు మున్సిపల్ కార్పోరేషన్లో చేరిన పెళ్ళూరు రెవిన్యూ పరిధి - పెళ్ళూరు గ్రామ సర్వే నెం.62/2ఎ1 - షుమారు 25.1/4 గదుల ఖాళీ స్థలమునకు హద్దులు-

తూర్పు: బి1 ప్లాట్లు దాఖలా ఆస్థి

దక్షిణం: పుట్టా రామారావు గారు ఈ రోజు ఈదా హరిహర రెడ్డి గారికి అగ్రిమెంటు చేసిన స్థలము.

పడమర: ట్రంకురోడ్డు

ఉత్తరం: ప్లాను దాఖలా డి అయిటం.

ఈ హద్దులలోని షుమారు షుమారు 25.14 గదులు విస్తీర్ణం గల ఖాళీ స్థలము పై ప్రకారం అగ్రిమెంటు చేయబడినది.

స్థలం: ఒంగోలు,

తేది : 31-12-2022

ఇట్లు

కాసు అంజిరెడ్డి,

న్యాయవాది, ఒంగోలు,

ఫోన్ నెం. 9440591544

చట్టపరిధిలో విధులు నిర్వహించాలి: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి ఉక్కు పాదంతో అణిచివేయాలని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్ జేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్పీ జిల్లా పోలీస్ సిబ్బంది, అధికారులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో మంచి జరిగి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్‌పి పోలీస్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో నేరాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో గత సంవత్సరంతో పోలిస్తే మంచి పురోగతి సాధించామన్నారు. పోలీస్ ఉద్యోగం అనేది మిగిలిన ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే చాలా క్లిష్టమైన ఉద్యోగమని, ఎప్పుడు ఏమి జరుగుతుందో మనం ఊహించలేమని, కానీ ఏ సమస్య తలెత్తినా దానిని ఎదుర్కోవడానికి ఎల్లప్పుడూ పోలీసులు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. పోలీస్ అధికారికి తెలియకుండా వారి పరిధిలో ఏదీ జరగకూడదని, ప్రజలతో సత్సంబంధాలు ఏర్పరుచుకొని వారి పరిధిలో జరిగే ప్రతి విషయాన్ని గురించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించుకుంటూ నిత్యం అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాబోయే రోజులలో ప్రతి చిన్న విషయాన్ని పరిశీలిస్తూ ముందుకు వెళ్లాలని, ఏదైనా సమస్య తలెత్తితే దానిని ఆదిలోనే సమయస్ఫూర్తితో వ్యవహరించి పరిష్కరించాలని, లేనట్లయితే ఆ సమస్యలే పెరిగి శాంతిభద్రతలను ప్రభావితం చేసే సమస్యలుగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. నాటు సారాపై ఉక్కు పాదం మోపి చాలావరకు నిర్మూలించగలిగామని, రాబోయే రోజుల్లో కూడా నాటుసారాపై నిరంతరం దాడులు నిర్వహిస్తూ ఉండాలని అన్నారు. ఈ సంవత్సరం గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి ఉక్కు పాదంతో అణిచివేయాలని, స్కూల్ విద్యార్థులకు, కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను కోరారు. జిల్లాలోని హోమ్ గార్డ్, కానిస్టేబుల్ స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు వారి వారి పరిధులలో విధులు నిర్వహించాలని, వారి పరిధులను మీరి చట్టాన్ని అతిక్రమించిన వారిపై శాఖపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ పి మహేష్, డిసిఆర్బి డిఎస్పి జి లక్ష్మయ్య, బాపట్ల, చీరాల, రేపల్లె ఎస్‌డిపిఓలు ఎ శ్రీనివాసరావు, పి శ్రీకాంత్, టి మురళీకృష్ణ, ఏఆర్ – డిఎస్‌పి ప్రేమ్ కుమార్, డీపీఓ ఏఓ వై శివప్రసాద్ రావు, డిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం మురళీకృష్ణ, బాపట్ల జిల్లాలోని అన్ని సర్కిల్ సిఐలు, అన్ని స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, డిపిఓ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలోని పోలీసు అధికారులతో ఎస్‌పి వకుల్ జిందాల్

సదస్సులో మాట్లాడుతున్న మురళి

గ్రామీణ వైద్యుల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

గ్రామీణ ప్రాంతాల్లో గ్రామీణ వైద్యులు చేస్తున్న సేవలు మరువలేనివని గుంటూరు మురళి న్యూరో సెంటర్ వైద్యులు డాక్టర్ రాయిని మురళి పేర్కొన్నారు. ఇంకొల్లు మండల ప్రాథమిక వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇంకొల్లులో అవగాహన సదస్సు నిర్వహించారు. మెదడుకు సంబంధిత సమస్యలపై అవగాహన కల్పించారు. నరాలకు సంబంధించి నిర్లక్ష్యంగా ఉంటే పక్షవాతం బారిన పడే ప్రమాదం ఉందన్నారు. నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని డాక్టర్ కె సత్య సూచించారు. సమావేశంలో మండల అధ్యక్షులు షేక్ ఇంతియాజ్, గౌరవాధ్యక్షులు షేక్ ఉస్మాన్, జనరల్ సెక్రటరీ శ్రీమన్నారాయణ, నాగండ్ల శ్రీనివాస్, రమణ, టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమాచార కమిషనర్ ప్రత్తిపాటి శామ్యూల్ జోనాథాన్

న్యూ ఇయర్ వేడుకల్లో సమాచార కమిషనర్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్: బాపట్ల రక్షణ సైన్యం సెంట్రల్ కోర్ ప్రార్థనా మందిరంలో ఆదివారం జరిగిన నూతన సంవత్సర వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషనర్ ప్రత్తిపాటి శామ్యూల్ జోనాతన్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. సమాచార కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా స్వగ్రామమైన బాపట్లకు విచ్చేశారు. ఈ సందర్భంగా సెంట్రల్ కోర్ సంఘ పెద్దలు గేరా బెనర్జీ మీనన్, కాగిత సుందరదాస్, ఆర్యా కొర్నేలి, చంద్రహాస్, దొర్కా సత్యవతి, మేకతోటి శరత్ ప్రవీణ్ రాజకుమార్, రూబెన్‌లు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. సంఘ కాపరి కెప్టెన్ వి శేఖర్, రజని ప్రార్థనలు చేసి ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా శామ్యూల్ జోనాతన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని, ఎటువంటి పక్షపాతం, బంధుప్రీతి లేకుండా నిజాయితీగా విధులు నిర్వహిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీఓ శ్రీగంధం రవీంద్ర, తహసీల్దార్ కవిత, పోలీస్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్థల వివాదంలో ఘర్షణ.. తల్లీ కొడుకుకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం పట్టణ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ వద్ద ఉన్న సర్వేనెంబర్ 1213 నందు రాష్ట్ర ప్రభుత్వం వారు వేసిన లేఅవుట్లో మిగిలి ఉన్న భూమి తనదంటే తమదంటూ షేక్ ఆశాబి అనే వితంతు మహిళకు షేక్ వలికి గత కొంతకాలంగా వివాదం నడుస్తున్నది. ఈ క్రమంలో ఆదివారం మధ్యాహ్నం షేక్ ఆశబి తమ్ముడు షేక్ మస్తాన్ వలి తన సోదరి ఇంటికి భోజనానికి వచ్చిన క్రమంలో షేక్ వలి తమ్ముడైన కరిముల్లా ఈ కాలనీకి ఎందుకు వచ్చావు అంటూ మస్తాన్‌వలితో గొడవకు దిగాడు. ఈ గొడవ కాస్తా చిలికి చిలికి గాలి వాన అయ్యి ఇనుప రాడ్లతో పరస్పరం దాడులకు పాల్పడ్డారు. ఇంతలో తన కుమారుడు షేక్ మస్తాన్‌ని అకారణంగా షేక్ వలి, అతని తమ్ముడు కరిముల్లా మిగిలిన కుటుంబ సభ్యులు దాడికి పాల్పడుతున్నారని మస్తాన్‌వలి తల్లి షేక్ పర్వీన్ అడ్డు వెళ్లడంతో ఆమె తలపై ఇనుప రాడ్డుతో బలమైన గాయమైనది. తీవ్ర రక్తస్రావంలో పడి ఉన్న పర్వీన్ మస్తాన్‌వలిలను కాలనీవాసులు హుటాహుటిన అంబులెన్స్‌లో మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. పర్వీన్‌కు ప్రథమ చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం నిమిత్తం ఒంగోలుకు తరలించారు. ఘర్షణలో గాయాలపాలైన ఇరు వర్గాల వారు మార్కాపురం జిల్లా వైద్యశాలలో అడ్మిట్ అయ్యి పరస్పరం పోలీస్ ఫిర్యాదులు చేసుకున్నారు. ఘటన గురించి సమాచారం అందుకున్న మార్కాపురం సిపిఎం పార్టీ నాయకులు దగ్గుపాటి సోమయ్య నన్నేసాలు మార్కాపురం జిల్లా వైద్యశాలకు చేరుకొని తీవ్ర గాయాలైన షేక్ మస్తాన్‌వలిని పరామర్శించారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

గాయపడి మార్కాపురం వైద్యశాలలో చికిత్స పొందుతున్న మస్తాన్‌వలిని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు సోమయ్య

డివైడర్‌ను ఢీకొని ఇద్దరు యువకుల మృతి

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

నూతన సంవత్సరం ఉదయం 5 గంటల సమయంలో అతివేగంగా వాహనాన్ని నడుపుతూ అదుపుతప్పి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన అద్దంకి బస్టాండ్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. 2 టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒంగోలు బిలాల్ నగర్‌కు చెందిన షేక్ అసీఫ్(22), పాపా కాలనీకి చెందిన శివానాయక్(23) ఉదయం 5 గంటల సమయంలో నవభారత్ థియేటర్ వైపు నుంచి వస్తున్నారు. వారు అతివేగంగా వస్తూ డివైడర్‌ను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆసీఫ్ అక్కడికక్కడే మృతి చెందాడు. శివానాయక్ కొనప్రాణంతో ఉండటంతో వెంటనే రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. 2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో బాలుడు దుర్మరణం

చీమకుర్తి-ప్రజాశక్తి

స్థానిక కారుమంచి కాలువ సమీపంలోని మధుకాన్ క్వారీ ఎదుట ఒంగోలు కర్నూల్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో జక్కుల శివశంకర్ అనే 15 సంవత్సరాల బాలుడు మతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శివశంకర్ ఎల్లయ్య నగర్ సెంటర్ స్వాతి పెట్రోల్ బంక్ సమీపంలోని గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న తన తండ్రి, సోదరుడి వద్ద ఉంటూ ఉప్పలపాడు హైస్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం సాయంత్రం శివశంకర్‌కు కడుపులో నొప్పి రావడంతో ఆసుపత్రిలో చూయించుకుందామని తన సోదరులతో కలిసి మోటార్ సైకిల్‌పై చీమకుర్తి బయలుదేరాడు. మధుకాన్ క్వారీ సెంటర్‌కు వచ్చేసరికి లారీని క్రాస్ చేసే సమయంలో లారీకి తగిలి కింద పడ్డాడు. ప్రమాదంలో శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతని సోదరుడు అఖిల్‌కు కాలు విరిగింది. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ వి ఆంజనేయులు సంఘటన సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు ఝాన్సీరాణి సంస్మరణ కార్యక్రమం

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

జన విజ్ఞాన వేదిక వద్దకు సమతా సభ్యురాలు కోట ఝాన్సీరాణి సంస్మరణ కార్యక్రమం సోమవారం బాపట్ల మండలం వెదుళ్లపల్లి గ్రామంలోని చైతన్య భవన్‌లో జరుగుతుందని ఆమె భర్త, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆదివారం ఈ కార్యక్రమం సన్నాహక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి లెఫ్ట్, ప్రజా సంఘాల నాయకులు, జనవిజ్ఞాన నాయకులు, ఘంటసాల అభిమానులు వస్తారని చెప్పారు. కావున ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మిత్రులను కోరారు.

సర్టిఫికెట్‌ను అందజేస్తున్న దృశ్యం

కిక్ బాక్సింగ్‌లో బ్లాక్ బెల్ట్

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని వెల్లలచెరువు గ్రామానికి చెందిన గంటెనపాటి అఖిల్ (ఇశ్రాయేలు) బ్లాక్ బెల్ట్ సాధించారు. ఈనెల 25వ తేదీన హైదరాబాదు లోని ఎల్బీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్, బెల్ట్ టెస్టులో పాల్గొని ఫస్ట్ డిగ్రీ సాధించినందుకు, వాక్ ఇండియా కిక్ బాక్సింగ్ నేషనల్ ప్రెసిడెంట్ సంతోష్, కె అగర్వాల్ అభినందించి బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ రామాంజనేయులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రెసిడెంట్ టీ దుర్గ, సెక్రటరీ బి శామ్యూల్ రాజు, సంతమాగులూరు సిఐ శివరామకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలియజేశారు.

భోజనం అందజేస్తున్న ట్రస్టు నిర్వాహకులు

అన్నార్తులకు ఆహారం పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

తమకు ఉన్నంతలో నిరుపేదల ఆకలి తీర్చడంలోనే నిజమైన సంతృప్తి ఉందని కర్లపాలెం మండలం పెద్ద మార్పు వారి పాలెం గ్రామానికి చెందిన ఎస్ఎస్ చిల్డ్రన్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మిక్కిలి శ్యాంసన్, రాధ అన్నారు. ఆదివారం న్యూ ఇయర్‌ను పురస్కరించుకొని బాపట్ల పట్టణంలో నిరుపేదలకు, విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల పేరుతో స్థాపించిన ఈ ట్రస్టు ద్వారా నిరుపేదలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. కర్లపాలెం మండలం పెద్ద మార్పువారిపాలెంలో స్థాపించిన ట్రస్టు బాపట్ల జిల్లా వ్యాప్తంగా విస్తరింపజేసి తమవంతు సేవలందిస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సాన్వి రోజ్లిన్, దాసు, తిమోతి, డానియల్, సంతోష్, మహేష్ పాల్గొన్నారు.

పర్చూరులో ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న రామనాథంబాబు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పర్చూరు

ప్రజాశక్తి 2023 క్యాలెండర్‌ను పర్చూరు వైసీపీ ఇన్‌ఛార్జి రావి రామనాథంబాబు ఆదివారం అడుసుమల్లిలోని ఆయన నివాసంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో యువనేత రావి లీలాకృష్ణ, రాష్ట్ర సంగీత నృత్య అకాడమీ అధ్యక్షులు యద్దనపూడి హరిప్రసాద్, ఇంకొల్లు మండల కన్వీనర్ బండారు ప్రభాకర్, ఉప సర్పంచ్ గాదె సురేష్, మాజీ ఎంపిపి ఒగ్గిశెట్టి ప్రసాదు, రావువారి ప్రసాదు, మాజీ ఎంపిటిసి అప్సానాబాను, చీరాల డివిజన్ ఇన్‌చార్జి కె సురేష్, పర్చూరు రిపోర్టర్ పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల ఎంపికలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

జనవరి, ఫిబ్రవరి నెలల్లో గుజరాత్, మహారాష్ట్రలో జరగబోయే జాతీయ స్థాయి సీనియర్, జూనియర్, సబ్-జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్-షిప్ క్రీడాపోటీల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా సెక్రటరీ వై శ్రీనివాసగౌడ తెలిపారు. ఈ విషయమై ఆదివారం ఒక ప్రకటనలో వివరాలు తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహిస్తున్న 3వ రాష్ట్ర స్థాయి జూనియర్, సబ్-జూనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్-షిప్-2023 క్రీడాపోటీలు 5వ రాష్ట్ర స్థాయి సీనియర్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్-షిప్-2023 క్రీడా పోటీలను విశాఖపట్నం వేదికగా జనవరి 11వ తేదీ పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పారా క్రీడాకారులు సీనియర్, జూనియర్, సబ్-జూనియర్ పారా క్రీడాకారులు 06/01/2023 తేదీలోగా రిజిస్ట్రేషన్ కోసం 7013569514, (వాట్సాప్ నెంబర్ 9494130391), 83093 83550 నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట లోపు గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం వద్ద క్రీడాకారులు హాజరు కావాలన్నారు.

ఢిల్లీకి సైకిల్ యాత్ర

ప్రజాశక్తి-పంగులూరు: పుల్వామా దాడులను ఖండిస్తూ అమరవీరుల దినోత్సవంగా ఫిబ్రవరి 14ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ, ఒంగోలుకు చెందిన కీర్తినాయుడు ఒంగోలు నుంచి ఢిల్లీకి సైకిల్ యాత్ర చేస్తున్నాడు. సైకిల్ యాత్రలో భాగంగా ఆదివారం నాడు మండలంలోని ముప్పవరం గ్రామం చేరుకున్న ఆయన విలేకరులతో మాట్లాడారు.

'బాపట్ల'ను ముందు వరుసలో నిలపాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నూతన సంవత్సరంలో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అధికారులకు సూచించారు. ఆదివారం 2023 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌ను జిల్లా అధికారులు చీరాలలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. బాపట్ల నూతన జిల్లాలో అన్ని శాఖలను ప్రగతి పథంలో నడపాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లాను ముందు వరుసలో నిలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె శ్రీనివాసులు, జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి, పౌర సంబంధాల అధికారి మోహన్‌రాజు, వ్యవసాయశాఖ జెడి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జెడి హనుమంతరావు, జిల్లా రవాణా శాఖ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, పౌర సరఫరాల శాఖ డిఎస్ఓ విలియమ్స్, డిఎం శ్రీలక్ష్మి, డిసిఓ రామారావు, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్ర, రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా రెవెన్యూ అధికారి లక్ష్మీ శివ జ్యోతి

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న పంచాయతీరాజ్ ఇఇ శ్రీనివాస్, జిల్లా మత్స్యశాఖ అధికారి సురేష్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్

బోయినవారిపాలెంలో రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలు

పోటీలు ప్రారంభించిన వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

మండలంలోని బోయినవారిపాలెం పంచాయతీలో నూతన సంవత్సర సంబరాల్లో భాగంగా పోలురాధ రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను ఆదివారం నిర్వహిం చారు. పిఏసిఎస్ చైర్మన్ బోయిన కేశవులు ఆధ్వర్యంలో జరిగిన పోటీలను నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు పండుగ సాంప్రదాయాలను ప్రతి ఏటా నిర్వహిస్తూ రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. అనంతరం పలు ప్రాంతాల నుంచి పోటీలలో పాల్గొనేందుకు ఎడ్ల నిర్వాహకులు పందానికి తీసుకువచ్చారు. పోటీలలో ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎడ్ల బండి నడుపుతున్న ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే కరణం

ప్రజాశక్తి-చీరాల

నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, అదేవిధంగా అధికారులు, నాయకులు, ప్రజలందరూ తనకు సంపూర్ణంగా సహకరిస్తున్నారని శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఆదివారం జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఎమ్మెల్యేకు, కరణం వెంకటేష్‌కు ఆయా శాఖల అధికారులు, నియోజకవర్గంలోని మండల, పట్టణ ప్రాంతాల్లో నాయకులు, రాజకీయ నాయకులు వచ్చి పుష్పగుచ్ఛాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంకించారు. ప్రజలందరికీ తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా నూతనంగా మంజూరైన వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సరోజని, డీఎస్పీ పి శ్రీకాంత్, కమిషనర్ ఐసయ్య, మాజీ ఎంపీ చిమటా సాంబు, చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కరణం బలరాంకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

నూతన సంవత్సర వేడుకల్లో మంత్రి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

2023 నూతన సంవత్సర వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మెరుగు నాగార్జునను మండల వైసిపి నాయకులు ప్రజాప్రతినిధులు గుంటూరులోని మంత్రి నివాస గృహంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, మాజీ కన్వీనర్ పి శ్రీనివాసరావు, భట్టిప్రోలు, సురేపల్లి పిఏసిఎస్ చైర్మన్లు గుమ్మడి సాంబశివరావు, గోవర్ధనగరి శేషాచల శ్రీనివాసరావు, యార్డ్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఎంపిపి లలితకుమారి, జెడ్పిటిసి ఉదయ్ భాస్కరి, పిచ్చయ్యశాస్త్రి తదితరులు ఉన్నారు. మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబును కూడా గుంటూరులోని నివాస గృహంలో కలసి టిడిపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి సాయిబాబా, కుక్కల వెంకటేశ్వరరావు, నాగరాజు, డోలా ఏడుకొండలు, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.



నూతన సంవత్సర వేడుకల్లో బాపట్ల దేశం పార్టీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ

మంత్రి నాగార్జునకు శుభాకాంక్షలు చెబుతున్న వైసిపి నాయకులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న నాయకులు

బాపట్ల జిల్లా: నూతన సంవత్సరం 2023 సందర్భంగా ఆదివారం బాపట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాపట్ల నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని బొకేలు, శాలువలతో నరేంద్రవర్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. నరేంద్రవర్మ కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మీద, తన మీద అభిమానంతో బాపట్ల నలుమూలల నుంచి తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలకు నరేంద్రవర్మ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాశక్తి
సోమవారం 2 జనవరి 2023

నూతన సంవత్సర వేడుకల్లో ప్రముఖులు

ప్రజాశక్తి - యర్రగొండపాలెం

యర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపి రెండు ముక్కలైంది. అధిష్టానం నియమించిన గూడూరి ఎరిక్షన్‌బాబు ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నారు. డాక్టర్ మన్నె రవీంద్ర సారధ్యంలో బూదాల అజితారావు రెండో గ్రూపుగా పని చేస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలను రెండు గ్రూపుల వారు ఘనంగా నిర్వహించారు. రెండు గ్రూపులు పోటీలు పడి మరి ఫ్లెక్సీలు కట్టారు. నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్‌ను ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆదివారం కలిసి సన్మానించారు. స్వీట్లు, పండ్లు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ యర్రగొండపాలెం ఎఎంసి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి గృహంలో కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. **నాగులుప్పలపాడు :** మండల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి నలమలపు అంజమ్మ కష్టారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్యాలయ, వైఎస్ఆర్ కాంత్రి పథకం కార్యాలయ సిబ్బంది ఎంపిపి దంపతులకు స్వీట్లు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మల్లవరం వైఎస్ఆర్ విజయభవనం కార్యాలయంలో ఎమ్మెల్యే సుధాకరబాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **మద్దిపాడు :** స్థానిక మండల పరిషత్ , రెవెన్యూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధ్బంగా అధికారులు, నాయకులు ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, తహాశీల్దారు జె.లక్ష్మి నారాయణ, ఎస్ఐ శ్రీరామ, డాక్టర్ మానసనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **పామూరు :** నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కందుకూరు రోడ్డులోని ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర కేక్‌ను సిఐ శ్రీనివాసరావు, ఎస్ఐ సురేష్‌యాదవ్ కట్ చేసి ఆటో డ్రైవర్స్ నాయకులకు, మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆటో డ్రైవర్స్ గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగార్జున, సిఐటియు మండల కార్యదర్శి కె. మాల్యాద్రి, అధ్యక్షుడు షేక్ మస్తాన్, కందుకూరు ఆటో స్టాండ్ నాయకులు జకరయ్య, మురళి, కొండయ్య, నారాయణ, సుల్తాన్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రజాశక్తి క్యాలెండర్ లను ఆవిష్కరించారు. **ఒంగోలు సబర్బన్ :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర మేయర్ గంగాడ సుజాత నివాసంలో ఆదివారం సందడి నెలకొంది. ఆమెకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖులు, అధికారులు, రాజకీయ పార్టీల నేతలు తరలి వచ్చారు. కమిషనర్ వెంకటేశ్వరరావు, ఎంఇ మాల్యాద్రి, ఎసిపి వెంకటేశ్వర్లు,కార్పొరేటర్లు మేయర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పి మల్లిక గర్గ్ నివాసాలకు వెళ్లి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కమిషనర్‌కు శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా నగర కమిషనర్ వెంకటేశ్వరరావుకు పలువురు అధికారులు, కార్పొరేటర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, నగర ప్రముఖులు, ప్రజలు ప పుష్పగుచ్ఛాలు అందజేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. **చీమకుర్తి :**నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాదరెడ్డి అభిమానులు, అధికారులు,కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేశారు. వారికి జిల్లా అధికారులు, వైసిపి ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

దర్శిలో మాట్లాడుతున్న మద్దిశెట్టి శ్రీధర్

ఎంపీ మాగుంటకు శుభాకాంక్షలు చెబుతున్న ఎస్‌పి

హరిహరక్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా:

హరిహరక్షేత్రంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దారాఘవరావు దంపతులు విశేష పూజలు చేశారు. అనంతరం గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఏ గిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేశారు. దర్శి, ఒంగోలు, చీమకుర్తి ప్రాంత నాయకులు ,అభిమానులు,క ార్యకర్తలు శిద్దా దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మద్దిపాడు ఎఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి తన నివాసంలో అభిమానులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. **కొండపి :** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా .కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామిని టిడిపి కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి నాయకులు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. **పెద్దదోర్నాల :** మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచి చిత్తూరి హారిక ఆధ్వర్యం కేక్ కట్ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహాశీల్దారు వేణుగోపాల్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గుమ్మా పద్మజ, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి కేక్ కట్ చేశారు. **దర్శి :** నూతన సంవత్సర వేడుకల్లో భాంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సోదరులు మద్దిశెట్టి శ్రీధర్, మద్దిశెట్టి రవీంద్ర కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వైవి సుబ్బయ్య, రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, మండల వైసిపి కన్వీనరు వెన్నపూస వెంకటరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కీసరి రాంభూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా దర్శి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపశట్టి పిచ్చయ్యను టిడిపి శ్రేణులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వైసిపి శ్రేణులు, అభిమానులు జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రులు శిద్ధా రాఘవరావు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి, శిద్ధా సుధీర్‌కుమార్‌ను వైసిపి నాయకులు, అభిమానులు కలిపి శుభాకాంక్షలు తెలిపారు **కనిగిరి :** కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్‌లో త్వరలో ప్రారంభించనున్న అన్నా క్యాంటీన్‌ను చంద్రబాబు నాయుడు సిఎం అయ్యేంత వరకూ ఎన్నికోట్లు ఖర్చు అయినా నిర్విఘ్నంగా నిర్వహించి పేదల ఆకలి తీర్చనున్నట్లు కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజక ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. అమరావతి గ్రౌండ్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు, ప్రజలు,అభిమానులు తరలివచ్చి డాక్టర్ ఉగ్రకు శుభాకాంక్షలు తెలిపారు.

ఒంగోలులో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల

వైసిపి కార్యాలయంలో ..

సపట్టణంలోని వైసిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వైసిపి శ్రేణులు,అధికారులు, ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు **మార్కాపురం :** నూతన సంవత్సరం-2023 వేడుకలను ఆదివారం అట్టహాసంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి నుంచి యువత ఉత్సాహంలో మునిగింది. చిన్నా పెద్ద తేడా లేకుండా కొత్త ఏడాదిలో అన్నీ శుభాలే జరగాలని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుసుకున్నారు.వైసిపి, టిడిపి నేతలు తమతమ అభిమాన నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పల్లె జనాన్ని తరలించడంలో పోటీ పడ్డారు. స్వచ్ఛంధంగా తరలివచ్చిన జనంతో మార్కాపురం పట్టణం కిక్కిరిసింది. వాహనాలు తొలిగిపోయే సందు లేకుండా వీధుల్లో రద్దీ నెలకొంది. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి, వైసిపి మహిళా రాష్ట్ర సహాయ కార్యదర్శి కంది ప్రమీలారెడ్డి నివాసాలకు వైసిపి శ్రేణులు తరలివెళ్లారు. పూలమాలలు, శాలువాలతో అభిమాన నాయకులను సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటికి నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కందుల నారాయణరెడ్డిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, శ్రీశైలం ట్రస్ట్‌బోర్డు మెంబర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ నివాసాల వద్ద కూడా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.

సిపిఎం నేతలు డి.సోమయ్య, గుమ్మా బాలనాగయ్య, డికెఎం రఫిలతో పాటు సీనియర్ నాయకులు గాలి వెంకటరామిరెడ్డి తదితరులను ఆ పార్టీ కార్యకర్తలు, పలు యూనియన్‌ల ప్రతినిధులు స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం సబ్ కలెక్టర్ ఎస్.మాధవన్‌ను రెవెన్యూ అధికారులు, డిఎస్‌పి డాక్టర్ కిశోర్‌కుమార్‌ను పోలీసు అధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. **పొదిలి :** ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుండి ప్రజలు బాణసంచా కాల్చి 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. వైసిపి, టిడిపి కార్యకర్తలు తమ నాయకుల వద్ద వెళ్లి బొకేలు, పండ్లు ఇచ్చి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డిని ఆయా పార్టీల కలసి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డిని ఆయన అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే స్వామికి శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు

చీమకుర్తిలో కేక్ కట్ చేస్తున్న జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి

చీమకుర్తిలో కేక్ కట్ చేస్తున్న మాజీ మంత్రి శిద్దా



కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే ఉగ్రకు కేక్ తినిపిస్తున్న నాయకులు



కనిగిరిలో ఎమ్మెల్యే బుర్రాను సన్మానిస్తున్న నాయకులు

వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకెను సన్మానిస్తున్న నాయకులు

ఒంగోలులో కేక్ తినిపించుకుంటున్న మేయర్ , కమిషనర్

మర్కాపురంలో ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న నాయకులు



పొదిలిలో మాజీ ఎమ్మెల్యే ఉడుములకు శుభాకాంక్షలు

నాగులుప్పలపాడులో ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న నాయకులు

రైతు 'భరోసా' ఏదీ..

- రైతులకు సకాలంలో అందని ఎరువులు, విత్తనాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

విత్తనం వేసిన దగ్గర నుంచి పంట చేతికి వచ్చి అమ్ముకొనే వరకూ రైతులకు భరోసా కల్పిస్తామమంటూ ప్రభుత్వం ఆర్భాటంగా రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే అది ఆచరణకు నోచడం లేదు. రైతుకు భరోసా కలగడం లేదు. సకాలంలో విత్తనాలు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో సబ్సిడీ విత్తనాల కావాలంటే పాస్ పుస్తకాల ఆధారంగా పర్మిట్లు రాసేవారు. రైతులు నగదు చెల్లించి విత్తనాలు రైతులు తెచ్చుకొనేవారు. ముందుగా రైతులు నగదు చెల్లిస్తే రైతు భరోసా కేంద్రాల ద్వారా సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు చేశారు. ఆచరణలో ఒక్కబస్తా కూడా అందించిన దాఖలాలు లేవు. రైతులు పండించిన పంటలు కొనుగోలు చేస్తామని తెలిపారు. అయితే ఎక్కడా అది అమలు కాలేదు. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, ఎరువులు సకాలంలో అందక రైతులు బయట మార్కెట్‌లను ఆశ్రయించక తప్పడం లేదు. ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా రైతులు పంటలు నష్టపోయారు. ఇప్పటికీ రైతులకు నష్టపరిహారం అందలేదు. శనగ పంట నష్టపోయిన రైతులు మళ్లీ పంట సాగు చేసేకొనేందుకు 80 శాతం సబ్సిడీపై విత్తనాలు అందచేస్తామని తెలిపారు. అందు కోసం రైతు భరోసా కేంద్రాల్లో నగదు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. శనగ విత్తనాల కోసం నగదు చెల్లించి రైతులు తమపేర్లు నమోదు చేసుకున్నారు. నేటికీ ఒక విత్తనం కూడా రాలేదు. దీంతో పొలాల్లో పదును ఆరిపోతుండంతో గత్యంతర లేక రైతులు బయట మార్కెట్‌లో అధిక ధరలకు విత్తనాలు కొనుగోలు చేసి ఎదపెట్టుకున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాతపద్దతిలోనే విత్తనాలు, యంత్ర పరికరాలు, ఎరువులు అందచేయాలని రైతులు కోరుతున్నారు.

3న పొగాకు బోర్డు ఈడీ వద్దకు రాయబారం

ప్రజాశక్తి-చీమకుర్తి

పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 3 ఉదయం 11గంటలకు పొగాకు బోర్డు ఈడీ వద్దకు నిర్వహిస్తున్న రాయబారం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి పమిడివెంకటరావు కోరారు. రైతు సంఘాల ఆధ్వర్యంలో గత 30న నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఈమేరకు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులను సమగ్రంగా గుర్తించి,కౌలు రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. పూర్తిగా దెబ్బతిన్న రైతులకు ఎకరానికి రూ. 25వేలు, పాక్షికంగా దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రు.10వేల వంతు నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఫసల్ బీమా పథకాన్ని పొగాకుకు వర్తింపజేయాలన్నారు. జరుగుతుందన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రాయబారం కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న సజీవరావు

దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

నల్లమల అటవీ ప్రాంతంలో జంతువులను కాపాడుతున్న గిరి పుత్రులకు నూతన సంవత్సర సందర్భంగా వైఎస్ఆర్ టిపిఫ్ జిల్లా నాయకులు, నేషనల్ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్, స్పందన ఇంటర్నేషనల్ జిల్లా కోఆర్డినేటర్ సజీవరావు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి పుత్రులను ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం కూడా గిరి పుత్రుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. అటవీ జంతులను కాపాడేందుకు నిరంతం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్లెన్ని, చిన్ను, సింగా నాగరాజు, వైసిపి యువ నాయకులు గద్ద కష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఇదే

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

సుపరిపాలన వేదిక (ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్) సర్వసభ్య సమావేశం స్థానిక శుభప్రదం ఫంక్షన్‌హాలులో ఎంవి. శేషయ్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మాగులూరి నాగేశ్వరరావు, కార్యదర్శిగా చిట్టెం వెంకటేశ్వర్లు, గౌరవా ధ్యక్షిగా ఎంవి.శేషయ్య, ఉపాధ్యక్షులుగా ఎస్కె. షాకీల్, కంచర్ల సుబ్బారావు, జాయింట్ సెక్రెటరీలుగా నాగభూషణం, రంగారెడ్డి, ట్రెజరర్‌గా రంగనాధం, లీగల్ అడ్వయిజర్‌గా సుంకర సాయిబాబు, సివిఎల్ సుబ్రహ్మణ్యం, కార్యవర్గ సభ్యులుగా దండె వెంకటేశ్వరరావు, తాతా శ్రీనివాసరావు, దివ్య, రమణారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి పలువురు అభినందనలు తెలిపారు.

సబ్‌డివిజన్ పరిధిలో 30 యాక్ట్

ప్రజాశక్తి - ఒంగోలు క్రైం

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈనెల 1 నుంచి 31 వరకూ 30 యాక్ట్ అమలులో ఉంటుందని డిఎస్‌పి యు.నాగరాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజాసంఘాలు, యూనియన్లు, రాజకీయపార్టీలు, సభలు సమావేశాలు ర్యాలీలు, ధర్నాలు పోలీస్ ఉన్నతాధికారుల అనుమతి లేనిదే నిర్వహించకూడదని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

గోవిందమ్మ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-పిసిపల్లి

గోవిందమ్మ సేవలు మరువలేనివని విశ్రాంత ఎంఇఒ, జెవివి సీనియర్ నాయకులు మూలె బ్రహ్మారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని భట్టుపల్లి గ్రామంలో 40 సంవత్సరాలు అంగన్‌వాడీ ఆయాగా పని చేస్తూ శనివారం పదవీ విరమణ చేసిన చెరంచెర్ల గోవిందమ్మకు ఆదివారం సన్మాన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కృష్ణవేణి , ఐసిడిఎస్ సూపర్ వైజర్ శివ పార్వతి, కనిగిరి యుటిఎఫ్ నాయకులు మూలె రమణారెడ్డి, డబ్బుకొట్టు సుబ్బరాయుడు, సర్పంచ్ రవీంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.

గోవిందమ్మ దంపతులను సన్మానిస్తున్న అంగన్‌వాడీలు

పేరయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కమ్యూనిస్టు నేత పేరయ్య మృతి

ప్రజాశక్తి మద్దిపాడు

మండల పరిధిలోని పెద్దకొత్తపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కమ్యూనిష్టు నేత పొత్తూరి పేరయ్య (97) శనివారం అర్ధరాత్రి మృతిచెందాడు.ఆయన మృతదేహాన్ని ఆసరా నిర్వాహకులు నాతాని భూపతి, నల్లూరి వెంకటేశ్వర్లు,చిడిపోతు వెంకటేశ్వరు ఉప్పుటూరి ప్రకాశరావు, రైతు సంఘం జిల్లా నాయకుడు వడ్డే హనుమారెడ్డి, ఎంసి. వెంకటేశ్వర్లు తదితరులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

14 నుంచి చెడుగుడు పోటీలు

కరపత్రాలను ఆవిష్కరించిన మాజీ మంత్రి బాలినేని

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని అమ్మన బ్రోలులో మాజీ మంత్రి బాలినేని సహకారంతో ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో ఈనెల 14 నుంచి రాష్ట్రస్థాయి మహిళలు, పురుషుల విభాగాల్లో చెడుగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకుడు కాట్రగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. పోటీలకు సంబంధించిన కరపత్రాలను మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. విజేతలకు పురుషుల విభాగాంగా మొదటి బహుమతిగా రూ.50 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.40 వేలు, తృతీయ బహుమతిగా రూ.30, నాల్గవ బహుమతిగా రూ. 20 వేలు, ఐదో బహుమతిగా రూ.15వేలు, 6వ బహుతిగా రూ. 10వేల నగదు అందజేయనున్నట్లు నిర్వాహకుడు తెలిపారు. అదేవిధంగా మహిళా విభాగంలో విజేతలకు ప్రథమ బహుమతిగా రూ. 40వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30, తృతీయ బహుమతిగా రూ.20, నాల్గవ బహుమతిగా రూ.10 వేలు అంద జేయనున్నట్లు తెలిపారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి బాలినేని

గోవిందమ్మకు నివాళి

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

కొప్పోలు గ్రామానికి చెందిన పుచ్చకాయల గోవిందమ్మ అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందింది. ఆమె మృతదేహాన్ని సిఐటియు, సిపిఎం నాయకులు ఆదివారం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. గోవిందమ్మకు నివాళు లర్పించిన వారిలో సిఐటియు నాయకులు జి. శ్రీనివాసరావు, పెళ్లూరి శ్రీనివాసరావు, సిపిఎం నాయకులు బొడ్డపాటి రాఘవరావు, శ్రీనిసరావు, హనుమంతరావు, గ్రామపెద్దలు బత్తిన కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, శ్రీమన్నారాయణ తదితరులు ఉన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం : కమిషనర్

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి పట్టణ పరిధిలోని నేతపాలెంలో డ్రైనేజీ సమస్యకు రెండు రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ డేనియల్ జోసఫ్ తెలిపారు. ఇటీవల ఈ సమస్యపై స్థానికులు స్పందనలో ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా కమిషనర్ నేతపాలెంలోని మురుగు కాలువలను సిబ్బందితో కలిసి ఆదివారం పరిశీలించారు. డ్రైనేజ వసతిలేక మురుగు నీటితో తాము ఇబ్బందులుపడుతున్నామని స్థానికులు కమిషనర్‌కు విన్నవించారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ వారికి హామీ ఇచ్చారు. ఈ

కాలువను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

కోలాట భజన నిర్వహిస్తున్న దృశ్యం

స్వర్ణ సుబ్బారావుకు పుట్టంరాజువారి కళాపురస్కారం

ప్రజాశక్తి-అద్దంకి: తన కోలాట ప్రదర్శనలతో అద్దంకికి మంచిపేరు తెస్తున్న స్వర్ణ సుబ్బారావును ఆదివారం సన్మానించారు. ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా మాధవస్వామి వారి దేవాలయంలో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్టు తరపున స్వర్ణ వెంకట సుబ్బారావు బృందంతో ఆదివారం కోలాటం భజన కార్యక్రమం నిర్వహించారు. తర్వాత జరిగిన సన్మానసభకు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు. కోలాటం మాస్టారు స్వర్ణ వెంకట సుబ్బారావును పుట్టంరాజు బుల్లెయ్య, రామ లక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్టు కళాపురస్కారంతో పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, శైలజలు ఘనంగా శాస్త్రోక్తంగా సత్కరించారు. పురస్కారం కింద రూ.5,000, పట్టువస్త్రాలను వారికి సమర్పించారు. డివిఎం సత్యనారాయణ, వారణాసి రఘురామశర్మ, లక్కరాజు శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర దత్తు స్వర్ణ వెంకట సుబ్బారావు కళారంగ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చుండూరి మురళీ సుధాకర్, కొండకావూరి కుమార్, గోపినాథం హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకటిన పంపిణీ కాని రేషన్ బియ్యం

జాతీయ ఆహార భద్రత పథకం కింద కేంద్రం ఉచిత బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ప్రతి నెల ఒకటో తారీకు నుంచి పంపిణీ జరిగే రేషన్ బియ్యం జనవరి ఒకటో తేదీన పంపిణీ ప్రారంభం కాలేదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం జనవరి నుంచి డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాన్ని ప్రకటించగా, సుమారుగా 65 శాతం మంది మాత్రమే కేంద్ర ప్రభుత్వం ఆహార భద్రత చట్టం పరిధిలోకి తీసుకువచ్చిన కార్డుదారులకు మాత్రమే, పంపిణీ చేస్తోంది. మిగిలిన కార్డుదారులకు, రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా బియ్యం పంపిణీ నిర్వహిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో ఆహార భద్రత చట్టం పరిధిలోకి రాని రేషన్ కార్డులకు తాము ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 31వ తేదీన ఆదేశాలు జారీ చేసింది. దీంతో సమయం సరిపోకపోవడంతో ఒకటో తేదీన పంపిణీకి వీలుపడలేదు. కొన్ని ప్రాంతాల్లో రేషన్ బియ్యం రేషన్ షాపులకు చేరినప్పటికీ వివిధ కారణాల వలన పంపిణీ ప్రారంభించలేదు. జనవరి నెల నుంచి ఉచిత బియ్యానికి ఒకసారి వేలిముద్ర వేయాలని, పంచదార కందిపప్పు కావాలంటే మరొకసారి వేలిముద్ర వేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేసి ఉన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేసే ఉచిత బియ్యానికి తాము ఇస్తున్న సబ్సిడీ వివరాలను ఉచిత బియ్యం పంపిణీ స్లిప్పులో నమోదు చేసి లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు ఆదేశాలు జారీ చేసినట్లుగా సమాచారం. అసలే వేలిముద్రలు పడక, సర్వర్ సరిగా రాక ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటే, ఫ్రీ రేషన్ బియ్యానికి ఒకసారి, కందిపప్పు, పంచదారకు ఒకసారి వేలిముద్ర వేయాలని నిబంధన పెట్టడం వలన ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది. అధికారులు ఈ నిబంధనలను సడలిస్తే ప్రజలకు ప్రయోజనం కలుగుతుందనడంలో సందేహం లేదు.



NFSA Receipt

Receipt No. : XXXXXXXXXX
State Name : XXXXXX
F.P. Shop ID : XXXXXX
Consumer Name : XXXXXXXXXX
Ration Card No : XXXXXXXXXX
Card Type : PHH
Allocation Month : MM/YYYY
Date : DD/MM/YYYY Time : HH:MM:SS

S	Commodity	Provisional Economic Cost (Rs. /Kg)	Sale Qty (Kg)	Subsidy by Govt. of India (Rs.)
1	Wheat	25.8	5	129.0
2	Rice	36.7	5	183.5
3	Coarse Grain	22.6	0	0
4	Total		10	312.5

Total Amount to be paid : Rs. 0.0
Total Subsidy by Govt of India: Rs.312.5

To lodge any complaint/grievance please visit https://xxxx.gov.in> Online Grievance

కార్డుదారులకు ఇస్తున్న సబ్సిడీ వివరాల రసీదు నమూనా

కేక్ తినిపిస్తున్న ఎంపిపి జాలాది రూబెన్

నూతన సంవత్సర వేడుకల్లో ఎంపిపి రూబెన్

ప్రజాశక్తి-చుండూరు

చుండూరు ఎంపిపి జాలాది రూబెన్ నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. చుండూరు మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ 2,500 నుంచి 2,750 పెంచినందున, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయన వేడుకలు నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు.

ఎన్టీఆర్‌కు నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం కాకానిపాలెంలో ప్రజల ఆధ్వర్యంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని యూత్ ఆధ్వర్యంలో కాకానిపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరి వంశీకృష్ణ, నరిశెట్టి తారక రామ్, పాములపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. మధ్యాహ్నం రెండు గంటల నుంచి కోలాట ప్రదర్శన, సాయంత్రం ఐదు గంటల నుంచి బృందావన భజన సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. మంగళవారం రాత్రి ఏడు గంటలకు రావులపల్లి వెంకటరావు టీం ఆధ్వర్యంలో తిరుపతమ్మ కథ పూర్తి నాటక ప్రదర్శన జరుగుతుంది.

కేసన నివాసంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-నిజాంపట్నం: అలుపెరుగని ఉద్యమకారుడు కేసన శంకరరావుకు రాష్ట్రం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో వేలాదిగా బీసీ సంఘ నాయకులు, ప్రజలు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎక్కడో మారుమూల గ్రామంలోని బొర్రావారిపాలెంలో జన్మించిన శంకరరావు అనేక ఉద్యమాలను, పోరాటాలను చేసి ప్రజల హృదయాలలో స్థానం సంపాదించుకున్నారు. బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడిగా భాధ్యతలు చేపట్టిన నాటి నుంచి బీసీల సంక్షేమమే ధ్యేయంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ ఎన్నో ఉద్యమాలను చేసి బీసీల పక్షపాతిగా నిలిచారు. ఆదివారం మండలంలోని బొర్రావారిపాలెంలోని కేసన శంకరరావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలు జిల్లాల నుంచి బీసీ సంఘ నాయకులు, అభిమానులు తరలివచ్చి శంకరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేసన శంకరరావు దంపతులను బీసీ సంఘ నాయకులు గజమాలలతో ఘనంగా సత్కరించారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది కేసన రామస్వామి, కాగితాల సుబ్బారావు, కొపనాతి నాగబాబు, జగదీష్, సోమేష్, కేసన సోమయ్య, పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.

కేసన శంకరరావు దంపతులను గజ పూలమాలతో సత్కరిస్తున్న దృశ్యం



చీరాల మాజీ ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న పర్చూరు వైసిపి నాయకులు

మాజీ ఎమ్మెల్యేను కలిసిన కారంచేడు నాయకులు

ప్రజాశక్తి-కారంచేడు: చీరాల మాజీ శాసనసభ్యులు కృష్ణమోహన్‌కు పర్చూరు వైసిపి ఇన్‌ఛార్జి పదవి ఇస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో పందిళ్లపల్లిలోని ఆయన నివాసం వద్ద పర్చూరు వైసిపి నేతలు పలువురు క్యూ కట్టారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కారంచేడు మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు, అభిమానులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంచేడు ఎంపిపి నీరుకట్టు వాసుబాబు, జడ్‌పిటిసి యార్లగడ్డ రజనీ శ్రీనివాసరావు, పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జువ్వా శివరాం ప్రసాద్, కొడవలివారిపాలెం సొసైటీ అధ్యక్షులు కొడాలి ధర్మారావు, జిల్లా డైరీ మాజీ ఛైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, దేవరపల్లి సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తోకల కృష్ణమోహన్, పలతోటి లాజర్, గొల్లపూడి సర్పంచ్ యర్రాకుల రామకృష్ణ, కొల్లావారిపాలెం సర్పంచ్ వెంకట నారాయణ, కారంచేడు మండల పరిషత్ కో-ఆపషన్ సభ్యులు ముల్లా నూర్‌అహ్మద్, రంగప్పనాయుడువారిపాలెం సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కొర్రపాటి అనీల్ బాబు, వైసిపి నాయకులు యార్లగడ్డ పాపారావు, దండా చౌదరిబాబు, బాపట్ల జిల్లా బిసి సంఘం అధ్యక్షులు కుంచపు వీరాంజనేయులు పాల్గొన్నారు.

రామనాథంబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

రామనాథంబాబును కలిసిన నాయకులు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలోని అడుసుమల్లిలో వైసీపీ పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రావి రామనాథంబాబు, డిసిఎంఎస్ చైర్మన్ రావి పద్మావతిని పలువురు ప్రముఖులు ఆదివారం ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. వారిని కలిసిన వారిలో మాజీ జడ్పీటీసీ కొల్లా సుభాష్‌బాబు, చెరుకూరు సర్పంచ్ పేరం సుబ్బారావు, పర్చూరు ఉప సర్పంచ్ గాదె సురేష్, అడుసుమల్లి ఉపసర్పంచ్ అడ్డగడ వెంకటేశ్వర్లు, చెరుకూరు దేవస్థానం ఇఓ నాగయ్య, ఇంకొల్లు వైసీపీ కన్వీనర్ బండారు ప్రభాకర్, మాజీ ఎంపిటిసి ఎ ప్రభుదాసు, ఎంపిటిసి గుంజి తిరుపతమ్మ, ఇడుపులపాడు సర్పంచ్ బండారు సుమతి, సంతరావూరు సొసైటీ అధ్యక్షులు కొల్లా సుబ్బారావు చౌదరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్‌టిసి విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

ప్రజాశక్తి-అద్దంకి

రిటైర్ అయిన ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్లలో వృద్ధులు కొంతమందిని నూతన సంవత్సరం సందర్భంగా సన్మానిం చారు. స్థానిక కేర్ అండ్ క్యూర్ హెూమియో స్టోర్స్ జరిగిన ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పిసిహెచ్ కోటయ్య అధ్యక్షత వహించారు. సన్మానం అందుకున్నవారిలో ఎం వెంకట్రావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఎంకే మూర్తి, ఎంజె రెడ్డి, బి ఆనందరావు, ఎంసీ శేఖర్, కేసిహెచ్ కృష్ణ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, తాళ్లూరి నాగేశ్వరరావు, కేఈ కొండలు, జే ఆంజనేయులు, చిన్న, కేఎల్‌డి ప్రసాద్, పోనాటి రామారావు, కె సీతారామరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగులను సన్మానిస్తున్న దృశ్యం

విధులకు వైద్యాధికారుల డుమ్మా

ప్రజాశక్తి-బల్లికురవ: బాపట్ల జిల్లా బల్లికురవ మండలం గుంటుపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు విధులకు డుమ్మా కొట్టారు. చెన్నుపల్లి గ్రామానికి చెందిన దూపాటి నాగేంద్రమ్మ అనే మహిళకు గుండెల్లో నొప్పి రావడంతో 108 కు ఫోన్ చేశారు. వెంటనే 108 సిబ్బంది దగ్గర్లోని గుంటుపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. 108 సిబ్బంది అక్కడ అరగంట పాటు వేచి ఉన్నప్పటికీ సిబ్బంది లేకపోవడంతో అద్దంకిలోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. 24 గంటలు సిబ్బంది ఉండాల్సిన ఆసుపత్రిలో సిబ్బంది లేకపోవడంతో ఓ వికలాంగుడు ఏం చేయాలో అర్థం కాక నానా అవస్థలు పడ్డాడు. గతంలో ఈ ఆస్పత్రిలో ఒక వైద్యాధికారితోపాటు మరో కొంతమందిని మంత్రి రజిని సస్పెండ్ చేశారు. కానీ ఆసుపత్రి సిబ్బంది మారకపోవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. సరైన వైద్యం అందించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను కలెక్టర్ దినేష్ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి దినపత్రిక ఒంగోలు ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాదరావు, బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌విజ బ్రహ్మం, ఎడివిటి జిల్లా ఇన్‌ఛార్జి ఎం.వివేకానంద, డెస్క్ ఇన్‌ఛార్జి ఆర్.తారక రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను నగర కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి దినపత్రిక ఒంగోలు ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి. ప్రసాదరావు, బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌విజ బ్రహ్మం, ఎడివిటి జిల్లా ఇన్‌ఛార్జి ఎం.వివేకానంద, డెస్క్ ఇన్‌ఛార్జి ఆర్.తారక రామారావు, ఒంగోలు విలేకరి నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పిచ్చయ్య యాదవ్

ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను రాష్ట్ర గ్రంథాలయ ఉపాధ్యక్షుడు రాచగొర్ల వెంకట పిచ్చయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాచగోర్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -త్రిపురాంతకం

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తహశీల్దారు రమణరావు

ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను తహశీల్దారు బివి. రమణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఒలు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కొత్తపట్నం

ప్రజాశక్తి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి ఉషామురళీ

ప్రజాశక్తి నూతన క్యాలెండర్‌ను ఎంపిపి ఉషా మురళీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దొనకొండ

ప్రజాశక్తి డైరీని ఆవిష్కరిస్తున్న జేసీ అభిషిక్త్ కిశోర్

ప్రజాశక్తి డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి డైరీని జేసీ అభిషిక్త్ కిశోర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి దినపత్రిక ఒంగోలు ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి.ప్రసాదరావు, బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌విజ బ్రహ్మం, ఎడివిటి జిల్లా ఇన్‌ఛార్జి ఎం.వివేకానంద, డెస్క్ ఇన్‌ఛార్జి ఆర్.తారక రామారావు. ఒంగోలు విలేకరి నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఐద్వా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

ఐద్వా క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఐద్వా 2023 క్యాలెండర్ కలెక్టర్ దినేష్ కుమార్ తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ ఐద్వా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా నాయకులు ఎన్. మాలతి, జి.ఆదిలక్ష్మి, ఎస్‌కె. నాగూర్, బి.గోవిందమ్మ ,ఎ.సీతామాలక్ష్మి, కె.రాజేశ్వరి , బి.పద్మ ,జి.కళ్యాణి, బి .పెద్ద గోవిందమ్మ పాల్గొన్నారు.

వ్య.కా.సం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

వ్య.కా.సం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా క్యాలెండర్‌ను కలెక్టర్ దినేష్ కుమార్, జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శీనారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నెరుసుల వెంకటేశ్వర్లు, కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కెజి.మస్తాన్, కంకణాల వెంకటేశ్వర్లు, అన్నవరపు శేషారావు పాల్గొన్నారు.

సిఐటియు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి

సిఐటియు క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- దర్శి

సిఐటియు క్యాలెండరును దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు దర్శి డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, మండల కార్యదర్శి నారాయణ, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపునకు 1308 మంది హాజరు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక డిఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపునకు 1,308 మంది రోగులు హాజరయ్యారు. బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులను పరీక్షించి రెండు నెలలకు సరిపడా మందులు రూ.200కు, తక్కువ ధరలకు ఇన్సులిన్లు అందజేశారు.

వైద్యశిబిరానికి హాజరైన రోగులు

రోగులకు పరీక్షిస్తున్న వైద్యులు

ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ నిర్వహిం చిన క్యాంపులో పలువురు ప్రముఖ వైద్యులు పాల్గొని వైద్య సేవలం దించారు. అధిక సంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు. క్యాంపు నిర్వహణకు సహకరించిన వారికి క్యాంపు కన్వీనర్ మదాల వెంకట్రావు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజలకు సత్వర సేవలే లక్ష్యం

- సకాలంలో స్పందన అర్జీల పరిష్కారం
- ఇంటి పన్ను వసూల్‌కు ప్రత్యేక డ్రైవ్
- వినియోగంలోకి సంపద తయారీ కేంద్రాలు
- మార్కాపురం డిఎల్‌డిఒ నాగేశ్వరరావు

ముఖాముఖి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సచివాలయాల ద్వారా ప్రజలకు సత్వర సేవలు అందించడంతో పాటు, పారిశుధ్య మెరుగుదలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మార్కాపురం డిఎల్‌డిఒ జి. నాగేశ్వరరావు తెలిపారు. మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాలు ఉన్నట్లు తెలిపారు. వాటి పురిధిలో 229 గ్రామ పంచాయతీలు ఉన్నాయని తెలిపారు. వాటి పరిధిలో 203 చివాలమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సచివాలయ ఉద్యోగులు నిర్ణీత పని వేళల్లో ప్రజలకు అందు బాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా ఫిర్యాదులు వస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇంటి పన్ను వసూలు వేగవంతం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ, స్పందన ఆర్జీల సత్వర పరిష్కారం, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ తదిత అంశాలపై చేపడుతున్న చర్యల గురించి ఆయన ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆయన మాట్లాల్లోనే...

సకాలంలో స్పందన అర్జీల పరిష్కారం

ప్రజలకు స్థానికంగానే సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సచివా లయాలను అమల్లోకి తీసుకొచ్చింది. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ సచివాలయ ఉద్యోగులకు అందుబాటులో ఉంటారు. వచ్చిన ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారు. ఉదయం, సాయంత్రం, మధ్యాహ్నం 2.30 నుంచి 3 గంటల్లోపు మూడోసారి సచివాలయంలోని ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా బయోమెట్రిక్ వేస్తున్నారు. ఆధార్, విద్యుత్తు బిల్లులు చెల్లింపు తదితర ప్రభుత్వ సర్వీసులన్నీ సచివాలయంలో ప్రజలకు అందుతు న్నాయి. స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసు కుంటున్నాం. ప్రతిరోజూ సచివాలమాల్లో సామంత్రం 3 గంటలు నుంచి 5 గంటలు వరకు స్పందన నిర్వహించి బాధుతులను నుంచిఅర్జీలు స్వీకరనించేలా చర్యలు తీసుకుంటున్నాం.

ఇంటి పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్..

మార్కాపురం డివిజన్ పరిధిలో ఇంటి పన్ను వసూళ్లకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాం. పన్నులు వంద శాతం వసూలు చేసేలా ప్రణాళిక సిద్ధం చేశాం. 229 గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి పన్ను మొత్తం రూ.9 కోట్ల 35 లక్షల 70 వేల 144 మేర వసూలు చేయాల్సి ఉంది. ఇప్పటివరకు రూ.47 లక్షల 7 వేల 396లు మాత్రమే వసూలు చేశాం. మిగతా పన్ను వసూలుకు గ్రామ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చాం. వేగవంతంగా వసూళ్ల చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తం..

కాలానుగుణ వ్యాధులపై కార్యదర్శులకు అప్రమత్తం చేశాం. పల్లెల్లో పారిశుద్ధ్యం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించాం. జగనన్న స్వచ్ఛకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళ, శుక్రవారం అన్ని శాఖలు సచివాలయ ఉద్యోగుల భాగస్వామ్యంతో డ్రైడే నిర్వహిస్తున్నాం. మురుగు కాలువల్లోనూ పూడికతీత పనులు చేపట్టడంతో పాటు, రహదారుల వెంబడి చెత్తను తొలగించేలా చర్యలు తీసు కుంటున్నాం. తాగునీటి జలాలు కలుషితం కాకుండా క్రమం తప్పకుండా వాటర్ ట్యాంక్ల క్లోరినేషన్ చేపడుతున్నాం.

వినియోగంలోకి సంపద తయారీ కేంద్రాలు..

ఇంటింటా తడి, పొడి చెత్త సేకరించేలా ప్రతి 250 కుటుంబాలకు ఒక క్లాప్‌మిత్రను నియమించాం. ఉదయాన్నే సేకరించిన చెత్తను గ్రామ సమీపంలో సంపద తయారీ కేంద్రాలకు తరలిస్తున్నాం. మార్కాపురం డివిజన్ పరిధిలో 175 చోట్ల వర్మీ కంపోస్టు తయారీ ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరనుంది. కొన్ని గ్రామాల్లో స్థల సేకరణ సమస్య కారణంగా కేంద్రాలు నిర్మించలేదు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ స్థలాల కోసం పరిశీలిస్తున్నాం.